aruhi
aruhi group
BBTV
BBTV TELUGU
BBTVNETWORK

తెలుగు దినపత్రిక
# నమస్తే మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
ఆదివారం
8-02-2026 సంపుటి : 01 సంచిక : 14 పేజీలు : 08 వెల : ₹5/- RNI NO : TGTEL/26/A0738
Published From HYDERABAD,VIJAYAWADA తెలంగాణ , ఆంధ్రప్రదేశ్. www.mahaaprabha.com MAHAAPRABHA.DAILY

BESQATI
besqati.com
Contact : info@besqati.com



## మున్సిపల్ ఎన్నికల్లో
# విజయం మాదే

### మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే

- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారబాద్ జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ పిలుపు

అభివృద్ధి చేస్తున్నాం.. ఇంకా చేసి చూపిస్తాం

హైదరాబాద్ -07ఫిబ్రవరి (మహాప్రభ)
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట

-మిగతా 3 లో










## ఎన్నాళ్లు కేంద్రాన్ని
# తిడుతు పాలిస్తారు

- ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు
- కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటే అడ్డుకున్నదెవరు
- రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్, -07ఫిబ్రవరి (మహాప్రభ)
మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని

-మిగతా 3 లో

## పోచారం కాంగ్రెస్‌లోకి
# ఎందుకెళ్లారు

### ప్రజలంతా ఆయనను నిలదీయాల్సిందే

- పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె
- పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిండు
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి
- కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచింది
- పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారు
- అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్
- బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో కెటిఆర్ విమర్శలు

కామారెడ్డి, -07ఫిబ్రవరి (మహాప్రభ)
కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

-మిగతా 3 లో



BJP

## ముంబై మేయర్
# పదవి బిజెపికే

- బిజెపి మేయర్ అభ్యర్థిగా రితూ తావ్డే
- డిప్యూటి మేయర్‌గా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడి
- నామినేషన్లు దాఖలు..11న ఎన్నిక


ముంబై,-07ఫిబ్రవరి (మహాప్రభ)
ముంబయి మేయర్ పదవిని బిజెపి దక్కించుకోవడం ఖాయమైంది. ఈ క్రమంలో అధికార మహాయుతి కూటమి అభ్యర్థిని ఖరారు చేసింది. భాజపా కార్పొరేటర్ రితూ తావ్డే ఈ బరిలోకి దిగనున్నట్లు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. పార్టీ అగ్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా భాజపా సీనియర్ నేత అయిన రితూ మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం కూడా ఆమెకు ఉంది. ఇక, డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘూడిని ఎంపిక చేసినట్లు సతమ్ వెల్లడించారు. రితూ, సంజయ్‌లు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నం ఈ మేయర్ ఎన్నిక జరగనుంది. కాగా.. బృహన్ ముంబయి కార్పొరేషన్ బీఎంసీలో 227 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 118 చోట్ల (భాజపా 89, శివసేన 29) గెలుపును కైవసం చేసుకుంది. ఇక, శివసేన (యూబీటీ) 65, దాని మిత్రపక్షాలైన మహారాష్ట్ర నవనిర్మాణ సేన 6, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(శరద్‌పవార్) 1, కాంగ్రెస్ 24, ఏఐఎంఐఎం 8, ఎన్సీపీ (అజిత్ పవార్) 3, సమాజ్ వాద్ పార్టీ 2 స్థానాలను దక్కించుకున్నాయి. అయితే బిజెపి పైచేయి సాధించడంతో ఇప్పుడు మేయర్ కోసం పట్టుపట్టింది.

# టర్కీ పై ఇండియన్స్ రివేంజ్..

- జమ్మూ-కాశ్మీర్ అంశంలో పాకిస్తాన్‌కు టర్కీ మద్దతు
- టర్కీ వెళ్లే భారతీయుల సంఖ్య క్రమంగా తగ్గుదల ఒక్క ఏడాదిలోనే దాదాపు 25 శాతం తగ్గుదల
- 2024లో 330,985 మంది భారతీయులు టర్కీ వెళ్లగా.. 2025లో 250,762 మంది మాత్రమే టర్కీ వెళ్లారు.
- టర్కీ పర్యాటక విభాగం తాజాగా విడుదల చేసిన గణాంకాల ద్వారా ఈ విషయం వెల్లడి

న్యూఢిల్లీ -07ఫిబ్రవరి (మహాప్రభ)
టర్కీ కొన్నేళ్లుగా ఇండియాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది. టర్కీలాగే పాకిస్తాన్ కూడా ఇస్లాం దేశం కావడం వల్ల ఇండియా-పాక్ అంశంలో పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తూ వస్తోంది. అయితే, ఇప్పుడు టర్కీ వైఖరి ఆ దేశంపై ప్రభావం చూపుతోంది. ఇండియా నుంచి టర్కీ వెళ్లే భారతీయ సందర్శకుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. ఒక్క ఏడాదిలోనే దాదాపు 25 శాతం తగ్గుదల కనిపించింది. టర్కీ పర్యాటక విభాగం తాజాగా విడుదల చేసిన గణాంకాల ద్వారా ఈ విషయం వెల్లడైంది. టర్కీ వెళ్లే భారతీయుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది.టర్కీకి, ఇండియాకు మధ్య కొన్నేళ్లుగా విబేధాలున్నాయి. టర్కీ అనుసరిస్తున్న తప్పుడు వైఖరే దీనికి కారణం.

-మిగతా 3 లో





## మున్సిపాలిటీలన్నీ
# మా ఖాతాలోకే

- అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు
- విపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతున్నాయి
- మంత్రి పొన్నంతో కలసి మీడియా సమావేశంలో తుమ్మల

సిద్దిపేట -07ఫిబ్రవరి (మహాప్రభ)
పంచాయితీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని, మెజార్టీ సీట్లను కాంగరెస్ గెలుచుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని స్పష్టం చేశారు. కేవలం అసూయతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వారిని ఎప్పుడో తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన మీడియా

-మిగతా 3 లో



## అమెరికాతో ఒప్పందం
# మనకే నష్టం

- మన రైతులకు తీరని అన్యాయంజరగనుంది
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు

3 లో



## మావోయిస్టులకు మరో
# ఎదురుదెబ్బ

- బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు
- వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు

3 లో

## క్యాంటమ్ కంప్యూటింగ్
# సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

- ఆనాడు హైటెక్ సిటీతో టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు
- ఇప్పుడు ప్రపంచానికి దిక్సూచిగా అమరావతి క్వాంటమ్
- శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

3 లో



# ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనిల్ అంబానీ

**సంభాషణల్లో స్వీడిష్ మహిళ ప్రస్తావన**



**న్యూఢిల్లీ: -07ఫిబ్రవరి (మహాప్రభ)**
లైంగిక నేరస్తుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించి అమెరికా న్యాయ శాఖ విడుదల చేసిన పత్రాల్లో భారత పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి సంబంధించిన కొత్త విషయాలు బయటపడ్డాయి. ఈ పత్రాలు 2017–2019 మధ్య ఎప్‌స్టీన్, అనిల్ అంబానీ మధ్య జరిగిన సంభాషణలకు సంబంధించినవి. బ్లూమ్‌బర్గ్ కథనం ప్రకారం ఈ చర్చలు వ్యాపారం, ప్రపంచ వ్యవహారాలతోపాటు మహిళలను ప్రస్తావించాయి. 2017 మార్చి 9న జరిగిన ఈ-మెయిల్ సంభాషణలో ఎప్‌స్టీన్‌ని అనిల్ మీ సూచన ఏమిటని అడిగారు. దీనికి ఎప్‌స్టీన్ మీటింగ్ సరదాగా సాగేందుకు ఒక పొడవైన స్వీడిష్ అందగత్తె ఉంటే మంచిది అన్నారు. దీనికి అనిల్ అంబానీ ఏర్పాటు చేయండి అని బదులిచ్చారు. అంతర్జాతీయ ప్రయాణాలు, వ్యాపారం, సమావేశాలు, ప్రపంచ వేదికలపై వేడులకు సంబంధించి అనిల్ అంబానీ, ఎప్‌స్టీన్ మధ్య చర్చలు జరిగినట్లు ఇతర ఈ-మెయిల్స్ వెల్లడించాయి.

# అది రాజకీయ దురుద్దేశ ఆరోపణ


**1980 నాటి ఓటర్ల జాబితాలో నా పేరు చేర్చలేదు**
**ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా గాంధీ వాదనలు**



**న్యూఢిల్లీ: -07ఫిబ్రవరి (మహాప్రభ)**
భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్లు ముందుగానే 1980 నాటి ఓటర్ల జాబితాలో తన పేరు చేర్పించినట్లు వచ్చిన ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసినది అని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అన్నారు. 1980లోనే ఓటరు జాబితాలోకి తన పేరు చేరలేదని ఆమె స్పష్టం చేశారు. సోనియా గాంధీపై ఈ ఆరోపణలను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు న్యాయవాది, సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వికాస్ త్రిపాఠి చేశారు. 2025 సెప్టెంబరు 11న ఇవే ఆరోపణలతో ఆయన ఢిల్లీలోని మెజిస్ట్రీరియల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. అయితే ఆ కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఆయన ఇదే అంశంపై ఢిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషను దాఖలు చేశారు. దీనిపై ఢిల్లీ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగే విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ న్యాయవాదులు తరణ్నుమ్ చీమా, కన్షికా సింగ్, ఆకాశ్ సింగ్ ఆమె తరపున వాదనలు వినిపించారు. సోనియా గాంధీపై వికాస్ త్రిపాఠి చేసిన ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని కోర్టుకు విన్నవిస్తూ అఫిడవిట్‌ను సమర్పించారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని తెలిపారు. వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. 1968లో రాజీవ్ గాంధీతో సోనియాగాంధీకి వివాహమైంది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.

# లంచం తీసుకున్న రక్షణ శాఖ అధికారులు..

**రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సీబీఐ**



**ముంబై ,న్యూఢిల్లీ: -07ఫిబ్రవరి (మహాప్రభ)**
రక్షణ శాఖకు చెందిన ఇద్దరు అధికారులు రూ.2 లక్షలు లంచం తీసుకున్నారు. ట్రాప్ చేసిన సీబీఐ రెడ్ హ్యాండెడ్‌గా వారిని పట్టుకున్నది. డిఫెన్స్ ఆఫీసర్స్ ఇళ్లల్లో సోదాలు చేసింది. ఈ వ్యహారంలో ఇతర అధికారుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నది. మహారాష్ట్రలోని పూణేలో ఈ సంఘటన జరిగింది. ఖడ్కిలోని మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (ఎంఈఎస్)కు సంబంధించిన కాంట్రాక్ట్ పనులను ఒక ప్రైవేట్ కంపెనీ కాంట్రాక్టర్ పూర్తి చేశాడు.కాగా, ఎంఈఎస్‌కు చెందిన రక్షణ శాఖ అధికారులైన అసిస్టెంట్ గ్యారిసన్ ఇంజినీర్ సునీల్ నికం, జూనియర్ ఇంజినీర్ సురేష్ మష్కే బిల్లుల చెల్లింపు నిలిపివేసినట్లు ఆ కాంట్రాక్టర్ ఆరోపించాడు. డిఫెన్స్ అధికారులు రూ.6 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కు ఫిర్యాదు చేశాడు. మరోవైపు ఫిబ్రవరి 3న సీబీఐ కేసు నమోదు చేసింది. ఫిబ్రవరి 5న సీబీఐ అధికారులు ట్రాప్ వేశారు. జూనియర్ ఇంజినీర్ సురేష్ తన కార్యాలయంలో కాంట్రాక్టర్ నుంచి తొలి విడతగా రూ.2 లక్షలు లంచం తీసుకోగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆ అధికారితో పాటు అసిస్టెంట్ గ్యారిసన్ ఇంజినీర్ సునీల్ నికంను కూడా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. వారి నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేశారు. కొన్ని పత్రాలతో పాటు రూ.1,88,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. కాంట్రాక్ట్ పనుల బిల్లుల చెల్లింపు కోసం లంచం డిమాండ్ వ్యవహారంలో ఇతర అధికారుల ప్రమేయంపైనా సీబీఐ దర్యాప్తు చేస్తున్నది.

# రష్యాతో ఆయిల్ కొనుగోళ్లు తగ్గించిన ఇండియా

**టారిఫ్‌లు తగ్గించిన ట్రంప్**



**న్యూఢిల్లీ: -07ఫిబ్రవరి (మహాప్రభ)**
భారత్‌పై విధించిన సుంకాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తగ్గించారు. ఈ మేరకు టారిఫ్‌లు తగ్గిస్తూ ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయం శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయబోమని ఇండియా హామీ ఇచ్చిన నేపథ్యంలో టారిఫ్‌ల తగ్గింపు నిర్ణయాన్ని అమెరికా అమలు చేస్తోంది. రష్యా నుంచి నేరుగా కానీ, లేదా పరోక్షంగా కానీ చమురు కొనబోమని ఇండియా హామీ ఇచ్చిందని ట్రంప్ ప్రకటించాడు.ఇటీవలి కాలంలో ఇండియా.. రష్యా నుంచి చమురు కొనుగోలు తగ్గించినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు అమెరికా నుంచి చమురు సహా ఎనర్జీ సంబంధిత ఉత్పత్తులు కొనుగోలు చేస్తామని కూడా ఇండియా హామీ ఇచ్చింది. కొత్త టారిఫ్‌లు అమలులోకి రావడంతో ఇకపై ఇరు దేశాల మధ్య ఉత్పత్తులపై 18 శాతం మత్రమే పన్నులు ఉంటాయి. ఇది దేశీయ ఎగుమతి దారులకు, తయారీదారులకు మేలు చేస్తుందని భారత్ భావిస్తోంది. అమెరికా నుంచి ఇండియా 500 బిలియన్ డాలర్ల ఉత్పత్తుల్ని దిగుమతి చేసుకోనుంది. అలాగే భారత ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ అందుబాటులోకి వస్తుంది. ఇది చరిత్రాత్మక విజయం అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. మరోవైపు తాజాగా ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందం అమలులోకి రావడంపై ప్రధాని మోదీ స్పందించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఇరు దేశాలకు మంచి శుభవార్త అని, రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం వ్యక్తిగత నిబద్ధతతో కృషి చేసిన ట్రంప్‌నకు థాంక్స్ అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ డీల్ ఇండియాలోని రైతులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, మత్స్యకారులకు కొత్త అవకాశాల్ని సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. మేకిన్ ఇండియా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని, మహిళలు, యువతకు భారీ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మోదీ అభివర్ణించారు.

# రెండు రోజుల పర్యటన కోసం మలేసియా చేరుకున్న మోదీ..

**స్వాగతం పలికిన మలేసియా ప్రధాని**



**న్యూఢిల్లీ: -07ఫిబ్రవరి (మహాప్రభ)**
: ప్రధాని నరేంద్ర మోదీ మలేసియాలో పర్యటిస్తున్నారు. రెండు రోజులపాటు ఆయన మలేసియాలో ఉంటారు. ఈ మేరకు ప్రత్యేక విమానంలో శనివారం సాయంత్రం మోదీ మలేసియా చేరుకున్నారు. ఆయనకు ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఘన స్వాగతం పలికారు. రాజధాని కౌలాలంపూర్‌లో చిన్నారులు రెండు దేశాల జాతీయ పతాకాలు చేతపట్టుకోగా.. మలేసియా ప్రధానితోపాటు ఇరు దేశాల ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.అనంతరం ఒకే కారులో మోదీ, అన్వర్ హోటల్‌కు చేరుకున్నారు. ప్రధాని హోదాలో మోదీ అక్కడ పర్యటించడం ఇది మూడోసారి. ఈ పర్యటన ద్వారా రెండు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు బలోపేతం కావడంతోపాటు, కీలక అంశాల్లో సహకారం దిశగా ఒప్పందాలు జరగనున్నాయి. రక్షణ, భద్రత, ఆర్థిక పరమైన అంశాలపై మోదీ, అన్వర్ చర్చిస్తారు. మలేసియా ప్రధాని ఆహ్వానం మేరకు ఈ పర్యటన చేపడుతున్నట్లు మోదీ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు వేగంగా బలోపేతం అవుతున్నాయని, ఈ పర్యటన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత వృద్ధి చేస్తుందని భావిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు. అలాగే మోదీ.. మలేసియాలోని భారతీయులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. అక్కడ దాదాపు మూడు మిలియన్లకుపైగా భారత జాతీయులు నివసిస్తున్నారు.అక్కడ ఉంటున్న భారతీయులు రెండు దేశాల మధ్య స్నేహానికి, చారిత్రక నేపథ్యానికి వారధిగా మారారని అభివర్ణించారు. ఇండియా నుంచి మలేసియాకు చమురు, అల్యూమినియం, మాంసం, ఇనుము, స్టీల్, కాపర్, కొన్ని రకాల ఆర్గానిక్ కెమికల్స్, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ వంటివి ఎగుమతి అవుతున్నాయి. ఇక మలేసియా నుంచి పామాయిల్, కొన్ని రకాల ఆయిల్స్, పరిశ్రమల మెషినరీ వంటివి ఇండియా దిగుమతి చేసుకుంటోంది. మోదీ పర్యటనలో భాగంగా ఇరు దేశాలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేస్తాయి.

# జూన్‌లోగా ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి తెర

**అమెరికా డెడ్‌లైన్ విధించిందన్న జెలెన్ స్కీ**



**న్యూయార్క్ -07ఫిబ్రవరి (మహాప్రభ)**
ప్రపంచ దేశాలన్నిటినీ బెదిరింపులకూ గురిచేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కాలంలో దిగొస్తున్నారు. యుద్ధ ప్రేలాపనలు మాని శాంతి, సంధ్య వచనాలు వల్లిస్తున్నారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్- రష్యా యుద్ధం కూడా త్వరలోనే ముగియనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంలో అబుదాబీ వేదికగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు చర్చలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షులు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ ఇరుపక్షాలకు అమెరికా డెడ్‌లైన్ విధించిందని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవేరక పోతే.. దాన్ని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు. 'ఈ వేసవి ప్రారంభంలోగా యుద్ధాన్ని ముగించాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధాన్ని తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అన్ని కార్యక్రమాలకు సంబంధించి ఒక స్పష్టమైన షెడ్యూల్ కావాలన్నారు. దీని ప్రకారం సంబంధిత పక్షాలపై అమెరికా ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది" అని జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడో విడత చర్చలు అమెరికాలో నిర్వహించేందుకు ఆ దేశం ముందుకొచ్చిందని, దీనికి తమ తరఫున అంగీకా రం తెలిపినట్టు చెప్పారు. సుమారు నాలుగేండ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. అబుదాబీ వేదికగా నిర్వహించిన రెండో విడత భేటీలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ తదితరులు పాల్గొన్నారు. అయితే, ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో ఎటువంటి పురోగతి లభించలేదు. డాన్‌బాస్ నుంచి వైదొలగాలని కీవ్‌పై మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని ఉక్రెయిన్ స్పష్టం చేస్తోంది.

# రోదసిలో పిల్లల్ని కనలేం!



**న్యూఢిల్లీ: -07ఫిబ్రవరి (మహాప్రభ)**
చంద్రుడు, అంగారకుడిపైనా కాలనీలు ఏర్పాటు చేయాల నుకుంటున్న మానవుడు రోదసిలో పిల్లల్ని కనటంపైనా పరిశోధనలు సాగిస్తున్నాడు. సైంటిస్టులు, నిపుణులు చెబుతున్నదాని ప్రకారం రోదసి వాతావరణం పిల్లల్ని కనడానికి అనుకూలమైంది కాదని తేలింది.రేడియేషన్, ఒత్తిడి ప్రభావం ఎక్కువగా ఉండటం, గురుత్వాకర్షణ లేకపోవటం వంటివి సమస్యలున్నాయని 'ద జర్నల్ రిప్రొడక్టివ్ బయో మెడిసిన్ ఆన్‌లైన్' కథనం పేర్కొన్నది. మానవ పునరుత్పత్తిపై రేడియేషన్ ప్రభావాలు పూర్తిగా అర్థం కాలేదని, మరిన్ని అధ్యయనాలు అవసరమని పరిశోధకులు వెల్లడించారు.

## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

మొదటి తరువాయి

హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

## టర్కీపై ఇండియన్స్ రివేంజ్..

మొదటి తరువాయి

జమ్మూ-కాశ్మీర్ అంశంలో పాకిస్తాన్‌కు టర్కీ మద్దతు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు టర్కీ ఆయుధ సామగ్రి అందించి సహాయం చేసింది. ఇలా ఇండియాకు వ్యతిరేకంగా టర్కీ వ్యవహరిస్తుండటంతో ఇండియా ప్రభుత్వంతోపాటు, ప్రజలు కూడా ఘాటుగా రియాక్టయ్యారు. ఇప్పటికే ఇరు దేశాల వాణిజ్య, వ్యాపార సంబంధాలు కొంత దెబ్బతిన్నాయి. ఇదే సమయంలో భారత సోషల్ మీడియాలో టర్కీ వ్యతిరేక ఉద్యమం ప్రారంభమైంది. టర్కీ ఉత్పత్తులు నిషేధించాలని, టర్కీకి పర్యటనలను భారతీయులు మానుకోవాలని సోషల్ మీడియాలో 'బాయ్‌కాట్ టర్కీ' పేరుతో ఉద్యమం నడిచింది. టర్కీ వైఖరితోపాటు, ఇండియన్ సోషల్ మీడియా ప్రభావం వల్లే కావొచ్చు.. 2025లో ఇండియా నుంచి టర్కీ వెళ్లే ప్రయాణికుల సంఖ్య 25 శాతం తగ్గింది. 2024లో 330,985 మంది భారతీయులు టర్కీ వెళ్లగా.. 2025లో 250,762 మంది మాత్రమే టర్కీ వెళ్లారు. ఇందులో వ్యాపారాల కోసం, వినోదం కోసం, అలాగే ఇతర అన్ని అవసరాల కోసం వెళ్లిన వారు ఉన్నారు. టర్కీకి వచ్చే విదేశీ పర్యాటకుల శాతంలో భారతీయుల వాటా తక్కువే కావొచ్చు. కానీ, ఆ దేశంపై మన ప్రభావం మాత్రం ఉంది. మరోవైపు టర్కీ ఉత్పత్తుల్ని కూడా నిషేధించాలని, వాటిని కొనుగోలు చేయకూడదని కూడా అప్పట్లో సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీంతో ఆ దేశం నుంచి ఇండియా దిగుమతులు కొంతమేర తగ్గాయి. ఇక.. పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌పై ఇండియా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను టర్కీ, అజర్ బైజాన్ వ్యతిరేకించాయి. ఈ అంశంలో పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించాయి.

## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

మొదటి తరువాయి

సమావేశంలోతుమ్మల నాగేశ్వర్ రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ కులగణన చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా ప్రకటించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకునే నేడు కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కులగణన చేపట్టబోతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 13,000 కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణెళినని ఆయన వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతాంగం, పేదలు, నిరుద్యోగులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ , పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రచారం చేశారు, కానీ ప్రజలు తమ ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించి వారికి బుద్ధి చెప్పారు' అని తుమ్మల గుర్తు చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలు సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో సహకరించకపోయినప్పటికీ, అవసరమైతే తల తాకట్టు పెట్టయినా సరే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు. తాము చేసే పనులే తమకు రక్షణ అని, కాంగ్రెస్ పార్టీ ఎవరి విమర్శలకూ బెదరదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు**
**వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు**



రాయపూర్,
మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ. 1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. , జిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కాడగ్టక్స్ వైర్‌లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

## మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

మొదటి తరువాయి




బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కుడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

## పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు

మొదటి తరువాయి

అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ .. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిండని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. భవనాలు, ఆస్పత్రి, కులసంఘాల భవనాలకు రూ.500 కోట్లు ఇచ్చామని తెలిపారు.42వేల మందికి ఆసరా పెన్షన్లు, 70 వేల మందికి రైతుబంధు, 14వేల మందికి రైతుబీమా ఇచ్చామని పేర్కొన్నారు. 15 వేల మందికి కల్యాణ లక్ష్మీ, 30 వేల మందికి కేసీఆర్ కిట్లు అందించామని చెప్పారు. ఆ నిధులు అన్నీ కేసీఆర్ ఇచ్చిండని.. పోచారం పీకిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్లాక ఒక్క రూపాయి కూడా పోచారం తీసుకురాలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు.

## అమెరికాతో ఒప్పందం మనకే నష్టం

**మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది**
**ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు**



న్యూఢిల్లీ
భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా- భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

## క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

***ఆనాడు హైటెక్ సిటీతో టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు***
***ఇప్పడు ప్రపంచానికి దిక్సూచిగా అమరావతి క్వాంటమ్***
***శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు***

అమరావతి,
అమరావతి క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో టెక్నాలజీ రంగంలో విప్లవం సాధించామని, ఇప్పుడు క్వాంటమ్‌తో మరింత ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ఇక్కడి పరిశోధనలు ప్రపంచానికి దిక్సూచి అవతాయనడంలో సందేహం లేదన్నారు. ఇకపోతే రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. అందుకే నా ఆశన్నీ వారిపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటం వేగంతో దూసుకెళ్తోంది. క్వాంటమ్ ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. భవిష్యత్తులో ఇక్కడి నుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం అని వివరించారు. వాజ్‌పేయ్ హయాంలో హైటెక్ సిటీ..



హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. కానీ, ఈ క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్అండ్‌టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరామని అన్నారు.

# సంపాదకీయం

## విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం



దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్ధానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీఏ ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషఙగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# కాంగ్రెస్ మాటలు నీటి మూటలు.





-కాంగ్రెస్కు ఓటు వేసి మరోసారి మోసపోవద్దు.
-ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయండి.
-మాజీ డిప్యూటీ స్పీకర్ యం . పద్మాదేవేందర్ రెడ్డి.

**మెదక్ జిల్లా-07ఫిబ్రవరి (మహాప్రభ)**
కాంగ్రెస్కు ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని 24,31,26,27,28,15,30 వార్డుల్లో శనివారం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అంకం. చంద్రకళ, (ఆర్కే)రామగిరి. శ్రీనివాస్,మ్యాదరి దీపక్ కుమార్,అస్తరిగళ్ల పల్లె రాణి బాలరాజ్,బండి పూజ నరేష్ , ఆరేళ్ళ. గాయత్రి మల్లికార్జున్ గౌడ్, నింగమైల. కిరణ్ తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కెసిఆర్ సహకారంతో మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన మెదక్ జిల్లా



కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల కల నెరవేసినట్టు చెప్పారు. కలెక్టరేట్,జిల్లా ఎస్పీ కార్యాలయం, రోడ్ల విస్తరణ తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. మిషన్ భగీరథ పథకం త్రాగు నీటి ఎద్దడి పరిష్కారం, పంటల సాగుకు నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బీమా, రైతు బంధు పథకాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలు నీటి మూటలు అయ్యాయని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.ఆసరా పెన్షన్లు , రైతులకు సంపూర్ణ రుణమాఫీ, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామన్న హామీలు నెరవేర్చడం లేదని ఆరోపించారు. మెదక్ పట్టణంలో అభివృద్ధి పడక వేసిందని,మెదక్లో ఎక్కడ చూసినా తాను చేసిన అభివృద్ధి పనులు దర్శనమిస్తున్నాయని అన్నారు. రెండేళ్లుగా ఒక అభివృద్ధి పని జరగలేదని చెప్పారు. ఇది మల్కాజిగిరి కాదని,ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ కోరుకునేది లేదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటు కోసం వస్తే హామీల అమలుపై నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని,మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

ఏఐసిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి, తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు కార్యకర్తలు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు

**ఫిబ్రవరి 7 (సూళ్లూరుపేట) మహాప్రభ ప్రతినిధి.**
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఏఐసిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని, పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు



చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు. గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని, రాష్ట్రంలో రహదారులు అద్వానంగా తయారయ్యాయని, రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు. మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు. పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు, కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుదూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జ్‌లు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు నాలా పూడికతీత వేగవంతం చేయాలి

కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి.



**గడ్డిఅన్నారం - ఫిబ్రవరి 07 - మహాప్రభ**
గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలో జరుగుతున్న నాలా పూడికతీత పనులను గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఈరోజు ఉదయం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో మురికి కాలువలు, నాళాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చొరవ చూపాలని సూచించారు. నాళాలు పూడికతీత పనులను వేగవంతం చేస్తే ఎంత వర్షం వచ్చినా వర్షపు నీరు సాఫీగా వెళ్లేటట్టు చేయొచ్చని తెలియజేశారు. అదేవిధంగా నాలాలో నుండి తీసినటువంటి మట్టిని వెంట వెంటనే తొలగిస్తే వాహనదారులకు, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది, బీజేపీ కార్యకర్తలు సిద్ధు, రఘునందన్ జోషి, టీంకు, గిరీష్ గౌడ్, రాహుల్, రాము, పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక పట్టణంలో చైన్ స్నంచింగ్ స్నాచింగ్

- దుబ్బాక లో చైన్ స్నాచింగ్... దొంగలకు దేహ శుద్ధి



**దుబ్బాక - ఫిబ్రవరి 07 (మహాప్రభ)**
గుర్తుతెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి మహిళ మెడలో నుండి బంగారు గొలుసును అపహరించారు మహిళా కేకలతో స్థానికులు దుండగులను వెంబడించి పట్టుకున్న ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాకలో చోటుచేసుకుంది దుబ్బాక పట్టణంలోని మార్కండేయ దేవాలయం వద్ద నాగలక్ష్మి తన ఇంట్లో ఉన్న సమయం లో ఇద్దరు వ్యక్తులు ద్విచక్రం వాహనంపై వచ్చి ఆమెతో మాటలు కలిపి మెడలో ఉన్న నాలుగు తులాల పుస్తెలతాడును ఎత్తుకెళ్లారు మహిళా మెడకు తీవ్ర గాయం కావడంతో మహిళ పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు స్పందించారు. ద్విచక్ర వాహనంపై బంగారు గొలుసుతో పారిపోతున్న దుండగులను స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. దొంగలను పట్టుకున్న వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దుండగులను అదుపులోకి తీసుకున్నారు.

# విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, -07ఫిబ్రవరి (మహాప్రభ)**
జిల్లాలోని విద్యార్థులకు చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.రంగంపల్లి వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో ప్రాథమిక తరగతి ఉపాధ్యాయులు, జిల్లా--మండల విద్యాధికారులతో కలిసి ఎఫ్.ఎల్.ఎన్ అమలు పై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిడ్‌లైన్ పరీక్షల్లో విద్యార్థులు చదువుతున్నప్పటికీ అర్థం చేసుకోవడంలో వెనుకబడి ఉన్నారని, వారికి గ్రహణశక్తి పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో రోజూ రీడింగ్‌కు ప్రత్యేక సమయం కేటాయించినప్పటికీ ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవని, ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేసి మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు.తుది పరీక్షల్లో విద్యార్థుల ప్రమాణాలను సరిగ్గా నమోదు చేయాలని, కనీసం 80% పిల్లలు చదవడం, 60% రాయడం, 90% నంబర్ల గుర్తింపు, 80% బేసిక్ మ్యాథ్స్ ప్రమాణాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, టి.ఎల్.ఎమ్ వినియోగం ద్వారా బోధన సులభతరం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ గౌడ్, ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే మూర్తుజపల్లి అభివృద్ధి సాధ్యం

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, -07ఫిబ్రవరి (మహాప్రభ)**
కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ముర్తుజపల్లి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాలే రాజేశ్వరి ఎన్నికల ప్రచార భాగంలో భాగంగా పిసిసి ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్, ఐ ఎన్ టీయూసీ సీనియర్ నాయకులు కర్నాటి సాయి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో ఏనాడు అభివృద్ధిని పట్టించుకోలేదని తన ఎమ్మెల్సీ నిధుల నుంచి రోడ్డు మరమ్మతుకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బిజెపి నాయకులు ముర్తుజపల్లికి చేసింది ఏమీ లేదని చెప్పారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన ఐఎన్ టీసీ నాయకులు, కర్నాటి సాయిరెడ్డి అభ్యర్థన మేరకు గ్రామంలో బస్తీ దావఖాన ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేనిని చెప్పారు. గ్రామంలో పేద ప్రజల కోసం ఐ ఎన్ టి యు సి నాయకులు సాయి రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు తన భూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి కాల రాజేశ్వరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఐ ఎన్ టి సి నాయకులు సాయి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. గ్రామంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలనే ఉద్దేశంతో తన సొంత భూమిని 200 గజాలువిరాళం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అలాగే గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. మహిళ భవనం నిర్మాణం కు రూ.5 లక్షలు, ఊరబావి చుట్టూ అడ్డంగా గోడ కట్టడం, బస్తి దవాఖాన మంజూరు కి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్,గూడూరి శ్రీనివాస్ రెడ్డి, రెండో వార్డు ఇంచార్జి యాట నర్సింమ్మ కిషన్ రెడ్డి,మెండె చంద్ర శేఖర్,నరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,రామస్వామి,రత్నకుమార్ రెడ్డి, కృష్ణా రెడ్డి, మహిల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 24 వ వార్డ్ లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం.



**మెదక్ జిల్లా-07ఫిబ్రవరి (మహాప్రభ)** మెదక్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ పట్టణంలోని 24 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అంకం. చంద్రకళకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీకి దక్కించుకుందామని వారు కోరారు. కారు గుర్తుకు ఓటేసి అభ్యర్థి అంకం చంద్రకళ రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

# దుబ్బాక మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తారు.!!!

- పట్టణాభివృద్ధి, ప్రజా సంక్షేమం కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం....!
-17వ వార్డులో ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కంచర్ల శివకుమార్
-17వ వార్డు ఇంచార్జ్ జనగామ మల్లారెడ్డి, కర్నాల శ్రీనివాస్ రావు, కీసర స్వామి





**దుబ్బాక - ఫిబ్రవరి 07 మహాప్రభ)**
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ సర్కార్... పట్టణాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ 17వ వార్డు ఇన్చార్జి జనగామ మల్లారెడ్డి, కర్నాల శ్రీనివాస్ రావు తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కంచర్ల శివకుమార్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. శుక్రవారం దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని 17వ వార్డులో వారు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. చేయి గుర్తుకు ఓటు వేసి కంచర్ల శివకుమార్ ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు బాలు, వార్డులోని ప్రజలు పలువురు ఉన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో గాయపడిన ట్రాన్స్కో జేఎల్ఎం హన్మండ్లు



**మెదక్ జిల్లా-07 ఫిబ్రవరి(మహాప్రభ).**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని గోమారం 400/220/132 కేవి.విద్యుత్ సబ్ స్టేషన్ లో శుక్రవారం రోజు మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న జేఎల్ఎం జి.హన్మండ్లు ప్రమాదవ షా తూ గాయపడగా,అతన్ని వెంటనే సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారని సిబ్బంది తెలిపారు. పక్కటెముకలు బలంగా విరగటంతో చికిత్సలు అందజేస్తున్నారు.శనివారం రోజు సర్జరీ నిర్వహించినట్లు అతని బంధువులు,తోటి సిబ్బంది తెలిపారు.చికిత్స పొందుతున్న హన్మండ్లను విద్యుత్ 1104 యూనియన్ నర్సాపూర్ డివిజన్ అధ్యక్షుడు నర్సింలు సిబ్బంది సిహెచ్.గోపాల్,రమేష్, యాదయ్య,పోలశ్రీనివాస్ తదితరులు పరామర్శించారు.

### మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో
### పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్, జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షురాలు. పద్మా దేవేందర్ రెడ్డి..



**మెదక్ జిల్లా-07ఫిబ్రవరి(మహాప్రభ)**
మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ పట్టణంలోని 11,12,13 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్,అనీస్ ఫాతిమా ఇందాద్,చెదల్ సంధ్య నవీన్ కుమార్ తరుపున ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# ఒక్క ఓటుతో తలరాతను మార్చవచ్చు


-భక్తి రత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు
- నిజాయితీగా ఓటు వేసి సత్తా చాటండి




**దుబ్బాక - ఫిబ్రవరి 07 (మహాప్రభ)**
ఓటు వజ్రాయుధం అని ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఓటు వేసి చిత్రాన్ని టీ పొడిని ఉపయోగించి అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో శనివారం నాడు ఆవిష్కరించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ కి చెందిన శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తి రత్న జాతీయ అవార్డు గ్రహిత రామకోటి రామరాజు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు సామాన్యుని చేతిలో ఆయుధం అన్నారు. ఓటు వేసి ప్రతి ఒక్కరు సత్తా చాటాలన్నారు. నీతిగా నిజాయితీగా ఓటు వేయాలన్నారు. ఓటుకు అమ్ముడు పోవద్దన్నారు. అంగట్లో బర్రెలం, గొర్రెలం కాము మనము మనుషులమే అని ఓటు వేసే సత్తా చాటాలన్నారు. రాజకీయ తరాలను రాసే హక్కు మన ఓటుకు ఉందన్నారు.

# ఓటుతో గెలిపించండి అభివృద్ధికి పట్టం కట్టండి..

-ఆమనగల్ 15వ వార్డు బిజెపి అభ్యర్థి కండె సీతారాములమ్మ...



**ఆమనగల్,-07ఫిబ్రవరి (మహాప్రభ)**
: తనను ఓటేసి ఆశీర్వదించండి అభివృద్ధికి బాటలు వెయ్యండి మీ వెంటే నేను ఉంటూ మంచి చెడుల్లో తోడుంటా అని 15వ వార్డు బిజెపి బలపరిచిన అభ్యర్థి ఖండే సీతారాములమ్మ ప్రచారాన్ని నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. శనివారం నాడు పలు కాలనీలలో ప్రచారం నిర్వహించారు. తనను నమ్మిన ప్రజలకు మోసం చేయనని ఇచ్చిన హామీలన్నీ తీరుస్తానని ఆమె అన్నారు.15వ వార్డు నుంచి పోటీ చేస్తున్న తనను ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. అందరితో ఆప్యాయంగా ఉండే తనను కౌన్సిలర్గా గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కండే భాస్కర్, కండే సుమన్, లింగయ్య ,గిరి ,రాజు ,లక్ష్మణ్ ,టిల్లు యాదవ్ శివ ,మహేష్, గాజుల తిరుపతయ్య,వెంకటేష్ ,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కేంద్రాన్ని సందర్శించిన కే డి సి విద్యార్థులు




**ఉమ్మడి వరంగల్, -07ఫిబ్రవరి (మహాప్రభ)**
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని కాకతీయ డిగ్రీ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సందర్శించారు. శాస్త్రవేత్తల ద్వారా నేల స్వభావము, పీహెచ్ విలువలు వివిధ రకాల నేల లక్షణాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. నూతన వంగడాల అభివృద్ధి జన్యు పరివర్తన ప్రక్రియలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా వ్యవసాయ కేంద్రాన్ని సందర్శించడం తమకు ఎంతో విజ్ఞానాన్ని అందించిందని, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# మద్యానికి బానిసై, ఉరి వేసుకొని గృహిణి ఆత్మహత్య....!



**దుబ్బాక – ఫిబ్రవరి 07 (మహాప్రభ)**
మద్యానికి బానిసై, మద్యం మత్తులో ఇంట్లోనే గృహని ఇరువేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక పట్టణంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్ ఐ, కీర్తిరాజు తెలిపిన వివరాల ప్రకారం.... పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మాడుగుల శేఖర్ కూలి పనులు చేస్తూ, భార్య మాడుగుల శారద (42), ఇద్దరు కుమారులతో జీవనం కొనసాగిస్తున్నాడు. కొంతకాలంగా శారద మద్యానికి బానిసైశీది, ఈ క్రమంలో శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో శారద ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కొంత సమయం తర్వాత జరిగిన ఘటనను గుర్తించిన కుమారులు తండ్రికి, స్థానికులకు సమాచారం అందించారు. అనంతరం సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, పంచనామ నిర్వహించి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక 100 పడకల ప్రాంతియ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేశారు.

## పురపాలక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణా రావు



**పెద్దపల్లి, -07ఫిబ్రవరి (మహాప్రభ)**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని 2వ, 8వ, 9వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ అభివృద్ధి నిలిచిపోయిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయల నిధులు తెచ్చి పట్టణ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఆర్టీసీ బస్ డిపో, బైపాస్ రోడ్డు, ప్రధాన హదారుల అభివృద్ధి, వీధుల్లో సిమెంట్ రోడ్లు, మురికికాలువలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, వాకర్స్ మైదానాలు, తాగునీటి సౌకర్యం వంటి పనులు జరుగుతున్నాయని వివరించారు. అదేవిధంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతుభరోసా నిధులు 9 రోజుల్లోనే ఖాతాల్లో జమ చేయడం, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని గుర్తుచేశారు. ఓట్ల సమయంలో వచ్చే బిఆర్ఎస్, బీజేపీలను ప్రజలు తరిమికొట్టి, అభివృద్ధి--సంక్షేమాన్ని కొనసాగించేందుకు ఈ నెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## నోటుకు ఓటును అమ్ముకోవద్దు

- ఎజ్జ రాజయ్య




**పెద్దపల్లి, -07ఫిబ్రవరి (మహాప్రభ)**
ఓటు భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన వజ్రాయుధమని, దాన్ని డబ్బుకు అమ్ముకోవద్దని జాతీయ మానవ హక్కుల కమిటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య విజ్ఞప్తి చేశారు. శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అభ్యర్థి ఏ పార్టీ వాడో కాదు... ఏ పాతి వాడో చూడాలి అన్న కాళోజి మాటలను గుర్తుచేసి, ఓటర్లు నేరరాహిత్యం, నిజాయితీ, సేవా దృక్పథం కలిగిన అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నికల రోజు సెలవు దినం కాదని, ప్రజాస్వామ్యానికి పవిత్ర దినమని గుర్తు చేశారు. ఓటు అమ్ముకోవడం అంటే భవిష్యత్తును అమ్ముకోవడమేనని, డబ్బు తీసుకున్న ఓటరు తర్వాత ప్రశ్నించలేడని ఆయన అన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలుగా ఉండాలని, కానీ నేడు డబ్బు పండుగలుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం చర్యలు కాగితాలకే పరిమితమైపోవడంతో అభ్యర్థులు విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. రామగుండం కార్పొరేషన్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీ ఓటర్లు విజ్ఞతతో ఓటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రతినిధి బాపురెడ్డి ఎం. రాజేష్, ప్రధాన కార్యదర్శి సందెల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఇంజం సాంబశివరావు, జిల్లా నాయకురాలు శ్రీదేవి, ఇతర జిల్లా--మండల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు

– కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి, -07ఫిబ్రవరి (మహాప్రభ)**
జిల్లాలోని విద్యార్థులకు చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. రంగంపల్లి వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో ప్రాథమిక తరగతి ఉపాధ్యాయులు, జిల్లా--మండల విద్యాధికారులతో కలిసి ఎఫ్.ఎల్.ఎన్ అమలు పై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిడ్‌లైన్ పరీక్షల్లో విద్యార్థులు చదువుతున్నప్పటికీ అర్థం చేసుకోవడంలో వెనుకబడి ఉన్నారని, వారికి గ్రహణశక్తి పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో రోజూ రీడింగ్‌కు ప్రత్యేక సమయం కేటాయించినప్పటికీ ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవని, ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేసి మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. తుది పరీక్షల్లో విద్యార్థుల ప్రమాణాలను సరిగ్గా నమోదు చేయాలని, కనీసం 80% పిల్లలు చదవడం, 60% రాయడం, 90% నంబర్ల గుర్తింపు, 80% బేసిక్ మ్యాథ్స్ ప్రమాణాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, టి.ఎల్.ఎమ్ వినియోగం ద్వారా బోధన సులభతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ గౌడ్, ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా పాత విధానంలోనే కొనసాగించాలని సీపీఎం డిమాండ్



**అచ్చంపేట,-07ఫిబ్రవరి (మహాప్రభ)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో రైతులకు యూరియా పంపిణీ పాత విధానంలోనే జరగాలని సీపీఎం మండల కార్యదర్శి వర్ధం సైదులు కోరారు. ఆన్‌లైన్ బుకింగ్ విధానం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ఉపయోగించడంలో అనేకమంది రైతులకు అవగాహన లేకపోవడంతో, చదువురాని రైతులు ఇతరులను వేడుకోవాల్సి వస్తోందని, దీంతో సహకార సంఘాల ద్వారా యూరియా పొందడంలో సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సొసైటీ ఎరువుల దుకాణాల ద్వారా, పాత విధానంలోనే యూరియా సరఫరా చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన కంప్యూటర్ కోర్స్ శిక్షణ




**హుస్నాబాద్, -07ఫిబ్రవరి (మహాప్రభ)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్‌లో మూడు నెలలపాటు నిర్వహించిన బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ సర్టిఫికెట్ కోర్స్ విజయవంతంగా ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో, ఆధునాతన కంప్యూటర్ పరిజ్ఞానం యువతకు అత్యంత అవసరమని, ఈ కోర్సు ద్వారా విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మండల ఎంపీడీవో రామగిరి రమేష్ పాల్గొని, కంప్యూటర్ స్కిల్స్ భవిష్యత్తు నిర్మాణానికి కీలకమని విద్యార్థులకు సూచించారు. కోర్సు కన్వీనర్ డాక్టర్ వడ్నాల చంద్రమౌళి నివేదికలో, 30 మంది విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. సహాయ కన్వీనర్లుగా శ్రీనివాస్, రమేష్ పనిచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# ఘనంగా ప్రారంభమైన సివికే కప్ క్రికెట్ టోర్నమెంట్



**అచ్చంపేట, -07ఫిబ్రవరి (మహాప్రభ)**
: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని రాజీవ్--ఎన్టీఆర్ స్టేడియంలో సివికే అచ్చంపేట కప్ సీజన్--3 ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఁ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, నల్లమల్ల ప్రాంతంలో జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు జరగడం గొప్ప అవకాశం అని, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే సీజన్ నాటికి ఎన్టీఆర్ స్టేడియాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. టోర్నమెంట్ నిర్వాహకులుగా కటకం రఘురాం, కపిలవాయి చంద్రమోహన్, సాదిక్, ప్రదీప్ పటేల్, వంశీ, రమేష్, మేరజ్ తదితరులు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, రాంబాబు, రేనయ్య, రవీందర్, కొండూరు శేఖర్, సీనియర్ క్రీడాకారులు, స్థానిక నాయకులు, అభిమానులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

## వాడ్యాల రేషన్ షాప్, కొత్తపల్లి ఇసుక రీచ్‌పై

-అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీలు



**మిడ్జిల్, -07ఫిబ్రవరి (మహాప్రభ)**
మిడ్జిల్ మండల పరిధిలోని వాడ్యాల గ్రామంలోని రేషన్ షాప్‌ను శ్రీయుత అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ సరుకులు సమయానికి సరఫరా చేసి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత డీలర్‌కు సూచనలు ఇచ్చారు.
అనంతరం కొత్తపల్లి గ్రామ శివారులోని ఇసుక రీచ్‌ను కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు నిర్వహించాలని, అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ స్వప్న, సీనియర్ అసిస్టెంట్ రఘు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిజినెస్

## మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు..
# తులం ధర ఎంత ఉందో తెలుసా?

శనివారం ఉదయం 8గంటల లోపు దేశంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూద్దాం..

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,55,450 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,42,490 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,79,900

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,850 క్యారెట్ల ధర రూ.1,41,040 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.

కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,57,160, 22 క్యారెట్ల ధర రూ.1,44,060 గా ఉంది.వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.




హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.

విజయవాడలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.

విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.

## ఇక హార్లే డేవిడ్‌సన్ బైకులు చౌక!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7**
అమెరికాకు చెందిన వాహన సంస్థల ధరలు భారీగా తగ్గబోతున్నాయి. భారత్-అమెరికా దేశాల మధ్య ఎట్టకేలకు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదరడమే ఇందుకు కారణం. ఇందులో భాగంగా అమెరికాకు చెందిన మోటర్ సైకిళ్ల తయారీ సంస్థ హార్లే డేవిడ్‌సన్‌కు చెందిన బైకులు మరింత చౌకగానున్నాయి. 800-1,600 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన మోటర్ సైకిళ్లపై ఎలాంటి సుంకాలు ఉండబోవని అధికార వర్గాలు ప్రకటించడంతో ఈ వాహన ధరలు తగ్గనున్నాయని హార్లే డేవిడ్‌సన్ ప్రకటించింది.1,600 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన వాహన దిగుమతులపై 50 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని గతేడాది 40 శాతానికి తగ్గించారు. 1,600 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన వాహనాలపై 50 శాతం సుంకాన్ని 30 శాతానికి దించా రు. దేశీయ మార్కె ట్లో తన వాహనాలను విక్రయించడానికి 2020లో హీరో మోటోకార్ప్‌తో హార్లీ డేవిడ్‌సన్ ఒప్పందం కుదుర్చుకున్నది.

## టాటా ఈవీలపై రూ 3 లక్షల డిస్కౌంట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7
ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ కొనుగోలుదారులకు శుభవార్తను అందించింది. దేశవ్యాప్తంగా ఈవీల పరిధిని మరింత విస్తరించడానికి ఆయా మాడళ్లపై రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. కంపెనీకి చెందిన టియాగో ఈవీపై రూ.85 వేల వరకు రాయితీ ఇచ్చిన సంస్థ..పంచ్ ఈవీపై రూ.1.25 లక్షలు, నెక్సాన్ ఈవీ 3.0పై రూ.65 వేలు, కర్వ్ ఈవీపై రూ.3.10 లక్షలు, హారియర్ ఈవీపై రూ.2.75 లక్షల చొప్పున రాయితీ ఇచ్చారు. వీటితోపాటు నెక్సాన్, పంచ్, అల్ట్రోజ్, హారియర్ మాడళ్లపై రూ.85 వేల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.




# ఆరంభం అదుర్స్

# స్పోర్ట్స్

### సూర్యకుమార్ అజేయ అర్ధ సెంచరీ
### మూడు వికెట్లతో సిరాజ్ విజృంభణ
### అమెరికాపై భారత్ విజయం



**ముంబై:**
దశాబ్దం తర్వాత సొంత ఇలాఖాలో జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో భారత్ తమ జైత్రయాత్ర మొదలుపెట్టింది. ముచ్చటగా మూడోసారి టైటిల్ గెలువాలన్న పట్టుదలతో ఉన్న టీమ్‌ఇండియా..తమ తొలి మ్యాచ్‌లో ఆకట్టుకుంది. శనివారం జరిగిన గ్రూపు-ఏ పోరులో భారత్ 29 పరుగుల తేడాతో అమెరికాపై విజయం సాధించింది. తద్వారా పొట్టి ఫార్మాట్‌లో అప్రతిహత విజయాల జోరు కొనసాగిస్తున్నది. తొలుత కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్(49 బంతుల్లో 84 నాటౌట్, 10ఫోర్లు, 4సిక్స్‌లు) అజేయ అర్ధసెంచరీతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 161/9 స్కోరు చేసింది. తిలక్‌వర్మ(25), ఇషాన్‌కిషన్(20) ఫర్వాలేదనిపించగా, అభిషేక్‌శర్మ(0), శివమ్‌దూబే(0), రింకూసింగ్(6), హార్దిక్‌పాండ్యా(5) ఘోరంగా విఫలమయ్యారు.
షాడ్లె వాన్ షల్విక్(4/25) ధాటికి 77 పరుగులకే 6 వికెట్లు చేజార్చుకున్న జట్టును సూర్యకుమార్ ఒంటిచేత్తో సాధికారిక స్కోరు అందించాడు. టెయిలెండర్లతో కలిసి జట్టుకు విలువైన పరుగులు సాధించిపెట్టాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన అమెరికా 20 ఓవర్లలో 132/8 స్కోరుకు పరిమితమైంది. గాయంతో దూరమైన హర్షిత్‌రానా స్థానంలో జట్టులోకి వచ్చిన సిరాజ్(3/29) ధాటికి యూఎస్‌ఏ బ్యాటర్లు నిలదొక్కుకోలేకపోయారు. తన దేశవాళీ ఫామ్‌ను కొనసాగిస్తూ సిరాజ్ వికెట్ల వేట కొనసాగించాడు. శుభమ్(37), సంజయ్(37), మిలింద్(34) ఆకట్టుకోగా, మిగతావారు సింగిల్ డిజిట్ స్కోర్లకు పరిమితమయ్యారు. సాధికారిక ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలకమైన సూర్యకుమార్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఈనెల 12న ఢిల్లీలో నమీబియాతో భారత్ తలపడనుంది.

**సూర్య 'కెప్టెన్' ఇన్నింగ్స్:**
టాస్ గెలిచిన అమెరికా కెప్టెన్ మోనాంక్‌పటేల్ మరో ఆలోచన లేకుండా బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నిర్ణయాన్ని బలపరుస్తూ అమెరికా బౌలర్లు టీమ్‌ఇండియాను ఆదిలోనే కట్టడి చేయడంలో సఫలమయ్యారు. సూపర్‌ఫామ్‌మీదున్న హార్డ్‌హిట్టర్ అభిషేక్‌శర్మ తాను ఎదుర్కొన్న తొలి బంతికే భారీ షాట్ ఆడబోయి అలీఖాన్ బౌలింగ్‌లో సంజయ్ క్యాచ్‌తో డకౌట్‌గా వెనుదిరిగాడు. ఈ దశలో తిలక్‌వర్మ, ఇషాన్‌కిషన్ జట్టును గాడిలోపడేసే ప్రయత్నం చేశారు. వీరిద్దరు దూకుడు తగ్గకుండా వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరుబోర్డును గాడిలోపడేశారు. అయితే షెల్విక్ ఒకే ఓవర్‌లో ఇషాన్‌కిషన్, తిలక్‌తో పాటు దూబేను ఔట్ చేసి భారత్‌ను కష్టాల్లోకి నెట్టాడు. ప్రమోషన్‌లో బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చిన రింకూసింగ్ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేపోయాడు. మెహిసిన్ బౌలింగ్‌లో షాట్ ఆడబోయిన రింకూ ఐదో వికెట్‌గా ఔటయ్యాడు. ఆల్‌రౌండర్ హార్దిక్ ఇలా వచ్చి అలా వెళ్లిపోయాడు. దీంతో 70 పరుగులకే బ్యాటర్లంతా పెవిలియన్ చేరారు. ఈ స్థితిలో అక్షర్‌పటేల్(14) జతగా సూర్యకుమార్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా తనదైన శైలిలో షాట్లు ఆడుతూ కీలక పరుగులు జతచేశాడు. ఈ క్రమంలో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న సూర్య..నెత్రవాల్కర్ ఆఖరి ఓవర్‌లో విశ్వరూపం చూపెట్టాడు. ఆఫ్‌సైడ్ బంతులను వికెట్ల మీదుగా ఆడుతూ 4,6, 6,4తో దుమ్మురేపడంతో టీమ్‌ఇండియా స్కోరు 160 మార్క్ అందుకుంది.

**సిరాజ్ సూపర్:**
జట్టులో అనూహ్యంగా చోటు దక్కించుకున్న సిరాజ్ తన విలువను చాటుకున్నాడు. చివరి నిమిషంలో బుమ్రా కూడా దూరం కావడంతో సిరాజ్‌కు తుది జట్టులో చోటు దక్కింది. ఇదే అవకాశంగా మలుచుకుంటూ మూడు వికెట్లతో సిరాజ్ జట్టు విజయంలో కీలకమయ్యాడు. ఓపెనర్ ఆండ్రియస్ గౌస్(6)ను బోల్తా కొట్టించిన ఈ హైదరాబాదీ..సాయితేజ(2), శుభమ్‌ను ఔట్ చేసి ఆకట్టుకున్నాడు. సిరాజ్ జతగా అర్ష్‌దీప్, అక్షర్ వికెట్లు తీయడంతో అమెరికా లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. మిడిలార్డర్‌లో మిలింద్, సంజయ్, శుభమ్ రాణించినా మిగతావాళ్ల వైఫల్యం గెలుపు అవకాశాలను దెబ్బతీసింది.
టీ20 ప్రపంచకప్‌లో భారత్ సాధించిన వరుస విజయాలు. దక్షిణాఫ్రికా(8), ఆస్ట్రేలియా(8) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.
వాంఖడేలో జరిగిన గత పది టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో స్వల్ప స్కోరు(161)ను కాపాడుకోవడం ఇది తొలిసారి.

**సంక్షిప్త స్కోర్లు**
భారత్: 20 ఓవర్లలో 161/9(సూర్యకుమార్ 84 నాటౌట్, తిలక్ 25, షెల్విక్ 4/25, హర్మీత్ 2/26),
అమెరికా: 20 ఓవర్లలో 132/8(శుభమ్ 37, సంజయ్ 37, సిరాజ్ 3/29, అర్ష్‌దీప్ 2/18)

## నెదర్లాండ్స్‌పై పాక్ విజయం..
## స్వల్ప లక్ష్యాన్ని అతికష్టంగా ఛేధించిన పాక్




టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా నెదర్లాండ్స్-పాకిస్తాన్ మధ్య శనివారం జరిగిన మ్యాచులో పాక్ విజయం సాధించింది. నెదర్లాండ్స్ నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని అతికష్టమ్మీద ఛేధించింది పాక్. ఈ రెండు జట్లకు ఇది టోర్నీలో తొలి మ్యాచ్. తొలుత టాస్ గెలిచిన పాకిస్తాన్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 19.5 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌటైంది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో స్కాట్ ఎడ్వర్డ్స్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, బాస్ డీ లీడే 30 పరుగులు, మేఖేల్ లెవిట్ 24 పరుగులు, కోలిన్ అకెర్మాన్ 20 పరుగులు సాధించారు.మిగతా బ్యాటర్లు తక్కువ పరుగులకే వెనుదిరిగారు. పాక్ బౌలర్లలో సల్మాన్ మీర్జా 3 వికెట్లు తీయగా, మిగతా బౌలర్లు తలో వికెట్ తీశారు. అనంతరం 148 పరుగుల స్వల్ప టార్గెట్‌తో లక్ష్య ఛేధనకు దిగిన పాక్ ఒక దశలో ఓటమి ఖాయం అనిపించే స్తితికి చేరుకుంది. కానీ, 19వ ఓవర్ పాక్‌ను విజయానికి చేర్చింది. నెదర్లాండ్స్ బౌలర్ లోగాన్ వాన్ బీక్ 24 పరుగులిచ్చాడు. లేకుంటే ఈ మ్యాచులో పాక్ ఓటమి చవిచూసేదే. ఒక రకంగా చిన్న జట్టు అయిన నెదర్లాండ్స్.. పాక్‌కు ముచ్చెమటలు పట్టించింది. పాక్ ఓపెనర్ ఫర్హాన్ 47 పరుగులు (31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్‌గా నిలవగా, మరో ఓపెనర్ ఆయుబ్ 24 (13 బంతులు) పరుగులు చేసి పాక్ స్కోరును ముందుకు నడిపించాడు. అయితే, వీరి తర్వాత వచ్చిన కెప్టెన్ సల్మాన్ ఆఘా 12 పరుగులు మాత్రమే చేయగా, బాబర్ ఆజం 15 పరుగులే చేశాడు. మరో స్టార్ ఆటగాడు ఉస్మాన్ ఖవాజా డకౌట్ అయ్యాడు. చివర్లో ఫాహిమ్ అష్రఫ్ 11 బంతుల్లో 29 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడటం వల్ల పాక్ అతికష్టమ్మీద గెలిచింది. 19.3 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 148 పరుగులతో లక్ష్యాన్ని ఛేధించింది. ఇక నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యత్ దత్ రెండు వికెట్లు తీయగా, పాల్ వాన్ మరో రెండు వికెట్లు తీశాడు. లోగాన్, కైలీ, వాన్ డెర్ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచులో పాక్ గెలిచినప్పటికీ.. పసికూన నెదర్లాండ్స్ పోరాట పటిమ ఆకట్టుకుంది.

# పవన్, మహేష్‌లతో సినిమాలు.. అయినా నో ఆఫర్స్..!




సినిమా ఇండస్ట్రీలో ఎక్కువ కాలం రాణించడం అనేది చాలా కష్టం. హీరోలైన హీరోయిన్స్ అయినా స్టార్ డమ్ ఉన్నతవరకే.. ఆతర్వాత కనిపించకుండా మాయం అవుతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ విషయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. కొత్త కొత్త హీరోయిన్స్ రాణిస్తున్న నేపథ్యంలో చాలా మంది సీనియర్ హీరోయిన్స్ కనిపించకుండా పోయారు. స్టార్ హీరోల సినిమాల్లో నటించిన వారు కూడా ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. వారిలో ప్రణీత సుభాష్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ తన అందంతో కట్టిపడేసింది. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టిన ప్రణీత పలు సినిమాలతో మెప్పించింది. అందం అభినయం ఉన్నప్పటికీ ఈ అమ్మడు ఎక్కువ కాలం హీరోయిన్ గా రాణించలేదు. నెమ్మదిగా ఆఫర్స్ తగ్గుతూ రావడంతో సెకండ్ హీరోయిన్ గా మారింది. పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమలో మెరిసింది. అలాగే మహేష్ బాబు హీరోగా నటించిన బ్రహ్మోత్సవం సినిమాలోనూ నటించింది. కానీ లాభం లేకుండా పోయింది. దాంతో సినిమాలకు గ్యాప్ ఇచ్చి పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరం అయ్యింది. సినిమాలు లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం రచ్చ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ కుర్రకారును కవ్విస్తుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు నెటిజన్స్ మతిపోగొడుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.




# మరో అర్జున్ రెడ్డి?.. ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న ‘నిలవే’ ట్రైలర్!


టాలీవుడ్ యువ నటులు సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘నిలవే’ . వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 13న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను వదిలింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ విడుదలైనప్పటి నుంచి సినీ ప్రియులు దీనిని సందీప్ రెడ్డి వంగా ‘అర్జున్ రెడ్డి’ సినిమాతో పోలుస్తున్నారు. ట్రైలర్‌లో హీరో ఎమోషన్స్, మేకింగ్ స్టైల్ మరియు రొమాంటిక్ సీన్స్ చాలా రా గా మరియు బోల్డ్‌గా ఉండటంతో , నెటిజన్లు దర్శకుడు సౌమిత్ రావును సందీప్ వంగా స్టూడెంట్‌లా ఉన్నాడే అని ప్రశంసిస్తున్నారు. లవ్‌స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంలో హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, జీవన్ కుమార్ కీలక పాత్రల్లో కనిపిస్తుండగా.. సౌమిత్ రావు ఉ సాయి వెన్నం సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి కళ్యాణ్ నాయక్ సంగీతాన్ని అందించాడు.

# సిద్దూ జొన్నలగడ్డ కొత్త చిత్రం




టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ’ప్రొడక్షన్ నెం. 40’గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. సితార బ్యానర్‌లో సిద్ధుకి ఇది హ్యాట్రిక్ సినిమా కావడం విశేషం

# జపాన్‌లో ప్రభాస్‌కు సూపర్ క్రేజీ అనన్ మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్ ఫోటో




టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైనా తన ముద్రను బలంగా వేస్తున్నారు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ ’అనన్’ కవర్ పేజీపై ప్రభాస్ కనిపించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా చోటు సంపాదించటం విశేషం. ఈ గౌరవం సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు సృష్టించారు. గతంలో ’ఆర్ఆర్ఆర్’ సినిమా సంచలన విజయం తర్వాత ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే, ఒక భారతీయ హీరో సోలోగా అనన్ కవర్‌పై మెరవడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. దీంతో ఆయన అంతర్జాతీయ ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో మరోసారి రుజువైంది. ఆయన వ్యక్తిత్వం, స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాగజైన్ డిజైన్‌లో ప్రభాస్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఆయన గ్లోబల్ ఇమేజ్‌ను ప్రతిబింబిస్తోంది. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ నిమిత్తం ప్రభాస్ టోక్యో పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం. అప్పటినుంచే జపాన్ మీడియాలో ఆయనపై ప్రత్యేక కథనాలు వెలువడుతుండగా, ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది. జపాన్‌లో ప్రభాస్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్, ముఖ్యంగా ’బాహుబలి’ తర్వాత ఏర్పడిన ఆదరణ, ఈ గుర్తింపుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియా వేదికలపై ప్రభాస్ అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.



# తెలుగులో అడ్రస్ లేకుండాపోయిన అర్జున్ రెడ్డి భామ.

అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ డమ్ సొంతం చేసుకుంది అందాల భామ షాలిని పాండే. ఈ సినిమాలో రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించింది. ఈ సినిమాతర్వాత కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది ఈ అందాల భామ. షాలిని పాండే అర్జున్ రెడ్డి సినిమా తర్వాత బిజీ అవుతుందని అంతా అనుకున్నారు కానీ అలా జరగలేదు. దాంతో పెద్దగా కనిపించలేదు ఈ చిన్నది. ఒకటి రెండు సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది దాంతో టాలీవుడ్ లో కనిపించకుండా పోయింది. శాలిని పాండే 1993, సెప్టెంబరు 23న మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జన్మించింది. జబల్ పూర్ లోని జబల్పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుండి ఇంజనీరింగ్ పూర్తిచేసింది. ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం నుండే నాటకాలలో నటించడం ప్రారంభించింది.మహానటి సినిమాలో నటించింది ఈ ముద్దుగుమ్మ. ఎన్.టి.ఆర్. కథానాయకుడు , 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం సినిమాల్లో నటించింది. కానీ ఈ సినిమాల్లో మహానటి, 118 సినిమాలు మాత్రమే మంచి విజయాన్ని అందుకున్నాయి. ఆతర్వాత తమిళ్, హిందీలోనూ సినిమాలు చేసింది. అక్కడ పెద్దగా ఈ అమ్మడు క్రేజ్ తెచ్చుకోలేకపోయింది. ప్రస్తుతం అడపాదడపా సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు పిచ్చిలేస్తుంది. ఓ రేంజ్ లో అందాలతో ఆకట్టుకుంటుంది.

# జీ5 వేదికగా ఓటిటిలోకి మన శంకరవరప్రసాద్ గారు




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన ’మన శంకర వరప్రసాద్ గారు’ చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com